పాత అలైన్‌మెంట్‌తోనే ట్రిపుల్ ఆర్ నిర్మాణం

- కలెక్టరేట్ ఎదుట ట్రిపుల్ ఆర్ భూ బాధిత రైతుల ధర్నా
- బడా నాయకుల ఒత్తిడితోనే అలైన్‌మెంట్ మారిందని ఆరోపణ
- మార్పులపై సీబీఐ విచారణకు శుభప్రద పటేల్ డిమాండ్



మన తెలంగాణ/వికారాబాద్ ప్రతినిధి: పాత అలైన్‌మెంట్ ప్రకారమే ట్రిపుల్ ఆర్ రోడ్డును నిర్మించాలని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం వికారాబాద్, నవాపేట్, మోమిన్పేట్, పూడూరు మండలాల రైతులు తమ భూములు కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ ఎదుట ట్రిపుల్ ఆర్ భూ బాధిత రైతులు ధర్నా నిర్వహించారు. ఇప్పటివరకు మూడు సార్లు అలైన్‌మెంట్ ఎందుకు మార్చారని, రాజకీయ నాయకుల భూములు కాపాడేందుకేనా అని రైతులు ప్రశ్నించారు. పాత అలైన్‌మెంట్‌నే కొనసాగించాలని, కొత్త అలైన్‌మెంట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. అభివృద్ధి కోసం ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణాన్ని తాము వ్యతిరేకించడం లేదని తెలిపారు. అయితే రోడ్డు అలైన్‌మెంట్‌ను మూడుసార్లు మార్చడానికి గల కారణాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ముందుగా నిర్ణయించిన అలైన్‌మెంట్‌ను మార్చడం వెనుక రాజకీయ నాయకుల భూములను కాపాడే ఉద్దేశం ఉందా అని ప్రశ్నించారు. రాజకీయ నాయకుల భూములకు రక్షణ కల్పిస్తూ సామాన్య రైతుల భూములను సేకరించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. తమ సమస్యలపై కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించి.. అలైన్‌మెంట్‌ను మూడుసార్లు మార్చడానికి గల కారణాలను వివరించాలని కోరారు. వెంటనే కొత్త అలైన్‌మెంట్‌ను రద్దు చేసి, గతంలో నిర్ణయించిన పాత అలైన్‌మెంట్‌నే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. తమ భూములు కోల్పోతే తరతరాలుగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రైతుల వినతిపై అడిషనల్ కలెక్టర్ స్పందిస్తూ.. రైతులు లేవనెత్తిన అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్, నవాబ్పేట్, మోమిన్పేట్, పూడూరు మండలాల రైతులు, భూ బాధితుల జేఏసీ అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, సురేందర్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి



మన తెలంగాణ/మర్పల్లి: మర్పల్లి మండల కేంద్రంలోని ఓ వ్యవసాయ ఫార్మ్‌హౌస్‌లో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి రూ. 37,940 స్వాధీనం చేసుకున్నట్లు మర్పల్లి ఎస్సై అబ్దుల్ రాహుఫ్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి 11 మందిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.సోమవారం ఆయన మాట్లాడుతూ.. మర్పల్లి గ్రామ శివారులోని ఓ వ్యవసాయ పొలంలో కొంతమంది ప్రభుత్వం నిషేధించిన పేకాట ఆడుతున్నట్లు 12.30 గంటల ప్రాంతంలో నమ్మదగిన సమాచారం అందిందన్నారు. దీంతో మర్పల్లి పోలీసులు, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి వ్యవసాయ పొలంలో ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. అక్కడ 11 మంది డబ్బులు బెట్టింగ్ పెట్టుకుని పేకాట ఆడుతున్నారని, పోలీసులను చూసి పారిపోతుండగా వారిని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి రూ.37,940 నగదు, మొబైల్ ఫోన్లు, 208 పేకాట ముక్కలు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. 11 మందిలో ఇద్దరు పారిపోయారని, అయినప్పటికీ అందరిపైనా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ఎక్కడైనా పేకాట ఆడుతున్నట్లు తెలిసినా, చూసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని ప్రజలకు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, సమాచారం ఇచ్చేందుకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు.

రావిరాలలో డ్రైనేజీ పనులు

మన తెలంగాణ ఎఫెక్ట్



వార్తపై స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు

మన తెలంగాణ/తుక్కుగూడ: మన తెలంగాణ పత్రికలో ప్రచురితమైన 'పొంగి పొర్లుతున్న డ్రైనేజీలు.. పట్టించుకోని అధికారులు' అనే వార్తకు జిహెచ్ఎంసి అధికారులు స్పందించారు. తుక్కుగూడ వార్డు పరిధిలోని రావిరాల గ్రామంలో డ్రైనేజీలు పొంగి పొర్లుతూ మురుగునీరు రోడ్లపైకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చిన్న పిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని ఆ వార్తలో పేర్కొన్నారు. ఈ వార్తకు స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. రావిరాల గ్రామంలో పూడుకుపోయిన డ్రైనేజీల్లోని మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు జేసీబీ సహాయంతో శుభ్రత పనులు ప్రారంభించారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త, బురద, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి మురుగునీరు ధారాళంగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు.

పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపైకి వస్తున్న మురుగునీరు తగ్గుతుండటంతో దుర్గంధం కూడా తగ్గిందని, వాహనదారులు, పాదచారులు, పాఠశాలలకు వెళ్లే పిల్లలకు కొంత ఉపశమనం కలిగిందని స్థానికులు తెలిపారు. పత్రికలో వార్త రావడం వల్లే అధికారులు స్పందించి పనులు చేపట్టారని గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా డ్రైనేజీలను పూర్తిగా శుభ్రం చేసి శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

కల్యాణ మండపానికి స్పీకర్ భూమిపూజ

ఎనకతల శనైశ్చర స్వామి ఆలయంలో శంకుస్థాపన



మన తెలంగాణ/మోమిన్‌పేట్/మర్పల్లి: వికారాబాద్ నియోజకవర్గం మోమిన్‌పేట్ మండలం ఎన్కతల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ శంకర్ భారతి మహారాజ్ ఆశ్రమం వద్ద శనైశ్చర స్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం, కళ్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌కు పండితులు, ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, కళ్యాణ మండపానికి వేదమంత్రాల మధ్య భూమిపూజ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, వికారాబాద్ నియోజకవర్గంలో అనంత పద్మనాభ స్వామి ఆలయం తర్వాత శనైశ్చర స్వామి ఆలయానికి విశేష ప్రాముఖ్యత ఉందన్నారు. ఆలయ అభివృద్ధి, కళ్యాణ మండపం నిర్మాణానికి సహకరిస్తానని తెలిపారు. హెచ్ఎండీపీ పరిధిలోని ఎన్కతల గ్రామ అభివృద్ధికి నెల రోజుల్లో రూ.2 కోట్ల నిధులు వచ్చేలా అధికారులతో మాట్లాడతానని, రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఐక్యంగా ఉండాలని, పాలకవర్గం భక్తులకు సేవలందించాలని సూచించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ యాదవ్, గ్రామ సర్పంచ్ పి.శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు సురేందర్, డీసీసీ జనరల్ సెక్రటరీ సిరాజుద్దీన్, మర్పల్లి ఏఎంసీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మోమిన్‌పేట్ పీఏసీఎస్ చైర్మన్ నరోత్తం రెడ్డి, కొట్‌పల్లి మండల అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఆశ్రమ నిర్వాహకులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులు స్పీకర్‌ను ఘనంగా సన్మానించారు.

వేదగిరి భూములను కాపాడండి

చౌదరిగూడెంలో పోలీస్ స్టేషన్ నిర్మించాలని

ప్రజావాణిలో ఫిర్యాదు

మన తెలంగాణ/జిల్లేడ్ చౌదరిగూడెం: మండల పరిధిలోని తుంపల్లి శివారులో ఉన్న వేదగిరి శ్రీ వేదంజనేయ స్వామి భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని పలువురు భక్తులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వేదగిరిపై పూర్తిగా భక్తుల సహకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎలాంటి ట్రస్టులు లేవని వారు తహసీల్దార్ భాస్కర్, ఎంపీవో హనుమంత్ రెడ్డికి అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. చౌదరిగూడెం మండల కేంద్రంలో వెంటనే పోలీస్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలని మండల టిఆర్వీ పార్టీ అధ్యక్షుడు రాము ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రజల సౌకర్యం కోసం వెంటనే పోలీస్ స్టేషన్ నిర్మించాలని ఎంపీడీవో పుష్పలతకు అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.



ప్రసాదిత్య ఎఆర్‌సి లిమిటెడ్

(పూర్వపు పద్మ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్)
కమిటెడ్ మరియు బారోవర్ల కార్పొరేట్ కార్యాలయం: ప్లాట్ నం. 1-55, రాజ్ ప్రతిభ, 4వ అంతస్తు, బ్లాక్-1, బుద్ధ భవన్ రోడ్, ఫిలింనగర్, హైదరాబాద్-84. CIN: U67120TG2007PLC053327, Tel: 040-41413333, Email: co@paras.org.in, Web:www.paras.org.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) నిబంధనల క్రింద అధీకృత అధికారి చేయబడినది)

SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) లోని నిబంధనల క్రింద అధీకృత అధికారి 21.03.2025 తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేసి రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత : శ్రీమతి బల్ల రమాదేవి భర్త శ్రీ బి. రాజశేఖర్ మరియు సహ-రుణగ్రహీత : శ్రీ బల్ల రాజశేఖర్ తండ్రి శ్రీ మై. బుచ్చన్న వారిని నోటీసులో తెలిపిన మొత్తం తేదీ: 11.03.2025 నాటికి రూ. 1,47,76,591/- (రూపాయలు ఒక కోటి నలభై ఏడు లక్షల డెబ్భై ఆరు వేల ఐదు వందల తొంభై ఒకటి మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు, ఖర్చులు చెల్లించాల్సిందిగా కోరడమైనది. ఇంకా SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) నిబంధనల క్రింద 19.06.2025 తేదీ గల నోటీసుల ప్రకారము జారీ చేసి, SARFAESI చట్టం క్రింద తనకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకున్నారు.

శ్రీమతి బల్ల రమాదేవి మరియు శ్రీ బల్ల రాజశేఖర్ కు చెందిన దుబ్బ ఖుర్ద్ సర్వే నెం.ల 29527400 మరియు 29378679, వరుసగా రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత/ హామీదారు/ తనఖాదారు కైగల్‌కోపాటు అందరికీ సెక్యూరిటీలను ఆన్‌లైన్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ తేదీ: 31.03.2026 ప్రకారం మెసర్స్ ప్రసాదిత్య ఎఆర్‌సి లిమిటెడ్ (PARC) (పూర్వపు పద్మ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 క్రింద CRISIL ప్రైవేట్ లిమిటెడ్ (CFL) ద్వారా కేటాయించబడింది.

బకాయిలు రాబట్టుకోవడానికి "ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏదయినప్పటికీ అదే పద్ధతిగా" ప్రాతిపదికన రిజర్వ్ ధరపైన తెరిచిన కవర్ టెండర్ల ద్వారా ఈ ఆస్తులను ఇ-వేలం ద్వారా అధీకృత అధికారి విక్రయిస్తున్నారు.

వివరణ	రిజర్వ్ ధర	బయానా (10%లో)
శ్రీమతి బల్ల రమాదేవి భర్త శ్రీ బి. రాజశేఖర్ యొక్క ఫ్లాట్ నం. 506, 5వ అంతస్తు, బ్లాక్-ఎ, విజయ దుర్గ ఎస్టేట్స్, వి-బ్లాక్, నాగార్జున హోమ్స్, నిజాంపేట్ రోడ్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, తెలంగాణ. సూపర్ బిల్ట్-అప్ ఏరియా 1,100 చ.అ. (సుమారుగా)	Rs. 180.00 lakhs	Rs. 18.00 lakhs

ఇ-వేలం తేదీ: 29.12.2026 - సమయం: ఉ. 11.00 గం.ల నుండి సా. 12.00 గం.ల వరకు

బిడ్ పెంపుదల : రూ. 10.00 లక్షలు

(ప్రతిపాది 5 నిమిషాల ఆటో పొడిగింపు క్లాజ్ అనగా వేలం ముగిసే ముందు ఎవైనా బిడ్ చేస్తే ప్రతిపాది 5 నిమిషాలు ఇ-వేలం ముగిసిన సమయం పొడిగించబడుతుంది).

పైవాటికి సంబంధించిన ఆస్తి / ఆస్తుల ఇ-వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కోసం వెబ్‌సైట్ https://www.bankeauctions.com మరియు www.paras.org.in/tenders ను సందర్శించగలరని సూచించడమైనది. అంతేకాకుండా, తమ బిడ్ ప్రైస్‌లను రాబోయి వేలందారులు ఇ-వేలం అమ్మకం కార్యకలాపాలలో పాల్గొనడానికి, ఆన్‌లైన్ ట్రైనింగ్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, ఇ-వేలం గురించి అడ్వైజ్ సేవలు మొదలైన వాటి కోసం సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసి ఉంటుంది.

సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauction.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం"లో పాల్గొనడానికి ప్రయత్నం అవసరం. సర్వీస్ ప్రొవైడర్ యొక్క సంప్రదింపు వివరాలు: మెసర్స్ e1 ఐడియాస్ ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదింపులకోసం వ్యక్తి: (1) శ్రీ ధరణి కృష్ణ, సంప్రదింపు నెం. 9948182222, ఇ-మెయిల్ ఐడి: (1) dharani.p@c1india.com & (2) andhra@c1india.com

పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు బయానా మొత్తాన్ని RTGS/NEFT/ఇంట్రా బ్రాంచ్/పే ఆర్డర్ ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క పేరుపై చెల్లిస్తూ ఇ-వేలం సేకరణ ఖాతాలో జమ చేయాలి.

ఖాతా నెం.	100631100000229	బ్యాంక్	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెక్యూర్డ్ క్రెడిటార్	మెసర్స్ ప్రసాదిత్య ఎఆర్‌సి లిమిటెడ్ (PARC)	బ్రాంచ్	మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ - సుల్తాన్‌బజార్, హైదరాబాద్
IFSC Code : UBIN0577901			

వేలంలో పాల్గొనదలచిన వ్యక్తి, సరైన పూరించిన బిడ్ ఫారం యొక్క ఎర్నెస్ట్ మనీ, పైన పేర్కొన్న రాష్ట్రాలలోని సంబంధిత కార్యాలయాలలో చెల్లించాల్సిన డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో, 28.12.2026 తేదీన సా. 04.00 గంటలలోపు వారి సంతకంతో సహా పేర్కొనబడిన చిరునామాలో అందేలా, అధీకృత అధికారి, మెసర్స్ ప్రసాదిత్య ఎఆర్‌సి లిమిటెడ్, బోర్డ్ నెం. 1-55, 4వ అంతస్తు, రాజ్ ప్రతిభ రోడ్, బుద్ధ భవన్ రోడ్, ఫిలింనగర్, హైదరాబాద్ - 500084. పోస్ట్ ఆఫీసులో పంపవలసి ఉంటుంది.

అమ్మకం తేదీ: 16.12.2026 ఉ. 11.00 గం.ల నుండి మ. 02.00 గం.ల మధ్య, పైన పేర్కొన్న ఆస్తి వివరాల కోసం సంప్రదించండి : శ్రీ డి. వాగీశ్వర ప్రసాద్, మేనేజర్ (ఫీల్డ్ & రిజిస్ట్రేషన్) మొబైల్ నెం. 6301102497 & 9652250044.

సెక్యూర్డ్ క్రెడిటార్ తెలిసిన మరియు/లేదా తెలియని పైన పేర్కొనబడిన వ్యక్తులు మరియు/లేదా ఇతరులు ఎవరైనా ఈ ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోపు ఈ ఆస్తులపై ఏదైనా ఇతర ఛార్జీలు, బకాయిలు, పన్నులు మరియు ఇతర బాధ్యతలు ఉన్నట్లయితే, వాటి వివరాలతో సహా సంబంధిత ఆధారాలను సమర్పించాలని కోరడమైనది. ఇంకా SARFAESI చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) మరియు 8(6) నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన/చార్జ్‌యందున్న ఈ క్రింది వివరించబడిన స్థిరాస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారులచే స్వాధీనము చేసుకొనబడి, దిగువ తెలిపిన ధాతాలతో మసూలు చేసుకొనబడు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉందో అది అలా, ఏది ఎలా ఉందో అది అలా మరియు అక్కడ ఏదైనే ఉందో అది అలా" ప్రాతిపదికన అమ్మబడును.

(1) రుణగ్రహీత(లు) / హామీదారు(లు) / తనఖాదారులు(లు) పేరు మరియు చిరునామా : మెస్సర్స్ అలియాంజా ప్రింట్టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 10, సర్వే నెం. 29, మీర్ సాగర్, సాహరంగ్, ఐదారాబాద్‌పూర్, హైదరాబాద్-500064. శ్రీ మొహమ్మద్ పాషా, శ్రీ మొహమ్మద్ సుఫ్యాన్, శ్రీ మొహమ్మద్ నద్దాం, ముగ్గురి నివాసం - ఇ.నెం. 4-25-3/6/7, ఎస్ఓజి కాలి, సులేమాన్ నగర్, రాజేంద్ర నగర్, రంగా రెడ్డి జిల్లా-500052. మరియు ఇ.నెం. 22-6-930/ఎ, పంజేషా, గుల్‌ఫర్ హౌస్, చార్మినార్, హైదరాబాద్ - 500002. శ్రీ మొహమ్మద్ కాజిమ్, ఇ.నెం. 4-25-3/6/7, ఎస్ఓజి కాలి, సులేమాన్ నగర్, రాజేంద్ర నగర్, రంగా రెడ్డి జిల్లా - 500052.

బ్యాంకుకు బకాయిలు : తేదీ 21.11.2026 నాటికి రూ. 4,24,06,131.13 (రూపాయలు నాలుగు కోట్ల ఇరవై నాలుగు లక్షల ఆరు వేల నూట ముప్పై ఒకటి రూపాయలు పైసలు పదమూడు మాత్రమే) మరియు తేదీ: 22-11-2026 నుండి వాటిపై తదుపరి వడ్డీ ప్లస్ వ్యయాలు, ఛార్జీలు & చట్టబద్ధ ఖర్చులు.

స్థిరాస్తి వివరణ : శ్రీ మొహమ్మద్ పాషా, తండ్రి మొహమ్మద్ ఇబ్రాహీమ్, శ్రీ మొహమ్మద్ సుఫ్యాన్, తండ్రి మొహమ్మద్ కాజిమ్, శ్రీ మొహమ్మద్ కాజిమ్, తండ్రి మొహమ్మద్ ఇస్మాయిల్ మరియు శ్రీ మొహమ్మద్ నద్దాం, తండ్రి మొహమ్మద్ ఇస్మాయిల్ పేరున ఉండి, తెలంగాణ, హైదరాబాద్, ఖాదిన్, మీర్ ఆలం ఫిల్టర్ దగ్గర ఉన్న 240.76 చ.మీ.లకు సమానమైన 288 చ.గ.ల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం. 11పై ఇ.నెం. 19-4-273/11/1 వద్ద గల భవనము మరియు భూమి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇంటి నెం. 19-4-273/10/1, దక్షిణం: పొరుగువారి ఫ్లాట్ నెం. 12పై ఇల్లు, తూర్పు: మెయిన్ రోడ్, పడమర: పొరుగువారి ఇల్లు.

గమనిక: (1) తాజా వాల్యుయేషన్ నివేదిక ప్రకారం, భవనం కూల్చివేయబడింది మరియు ప్రస్తుతం, భూమి యొక్క వార్షిక విస్తీర్ణం 255 చ.గ.ల, ఐది అమ్మకానికి మాత్రమే అందుబాటులో ఉంది. (2) తెలిసిన తాకట్టు రుణ ఖాతాలు: ELNS/349/2023 సిసిసి, హైదరాబాద్.

రిజర్వ్ ధర : రూ. 1,51,20,000/- ; బయానా : రూ. 15,12,000/- ; బిడ్డు పెంపుదల : రూ. 1,00,000/-

వేలం తేదీ : 11.12.2026 ; వేలం సమయం : మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు
(10 నిమిషాల ఆపరిమిత ఆటో పొడిగింపుతో)

బయానా మరియు బిడ్ ధారులు ఆఖరు తేదీ : 11.12.2026 న మ॥ 01.00 గం.ల వరకు

స్థిరాస్తి స్థితి : ఆంధ్రప్రదాయము | ఆస్తి తనిఖీ తేదీ : 01.12.2026 న ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 02.00 గం॥ల వరకు

(2) రుణగ్రహీత(లు) / హామీదారు(లు) / తనఖాదారులు(లు) పేరు మరియు చిరునామా : గొసగంటి సాంబశివ రావు, తండ్రి శ్రీ గొసగంటి ప్రకాష్, ఇ.నెం. 13-10-2/2, ఫ్లాట్ నెం. 202, 2వ అంతస్తు, ఎస్‌హెచ్‌ఆర్ సాయి నివాస్, దిలసుఖ్‌నగర్, గడ్డిఅన్నారం, హైదరాబాద్, తెలంగాణ - 500060.

బ్యాంకుకు బకాయిలు : తేదీ 21.11.2026 నాటికి రూ. 52,98,751.58 (రూపాయలు యాభై రెండు లక్షల తొంభై ఎనిమిది వేల ఏడు వందల యాభై ఒకటి రూపాయలు పైసలు యాభై ఎనిమిది మాత్రమే) మరియు తేదీ: 22-11-2026 నుండి వాటిపై తదుపరి వడ్డీ ప్లస్ వ్యయాలు, ఛార్జీలు & చట్టబద్ధ ఖర్చులు.

స్థిరాస్తి వివరణ : తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని, మాసాపాంచాగ్, శాలివాహన నగర్‌లో గల సర్వే నెం. 53 / టిఎస్ నెం. 28లో భాగంగా ఉన్న ఫ్లాట్ నెం. 187 లో నివాస ఇంటి నెం. 16-11-511/బి/187 పై "శ్రీ సిద్ధివినాయక రెసిడెన్సీ"గా పిలువబడే కాంప్లెక్స్‌లో 307 చ.గ.ల మొత్తం భూమి విస్తీర్ణంలో 38 చ.గ.ల లేదా 31.77 చ.మీ.ల విస్తీర్ణం భూమి అవిభాజ్య వాటాతో కలిసి కామన్ ఏరియాలు మరియు బాల్కనీల మేరలగు వాటితో సహా 1000 చ.అ.ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ ఏరియాతో సహా) కలిగిన నాలుగవ అంతస్తులో సగం పూర్తయిన నివాస ఫ్లాట్ నెం. 401 (ఆన్ ప్లింత్) అన్ని యావత్తు. మొత్తం భూమి సరిహద్దులు : ఉత్తరం: ఫ్లాట్ నెం. 188, దక్షిణం: ఫ్లాట్ నెం. 186, తూర్పు: ఫ్లాట్ నెం. 184, పడమర : 30' వెడల్పు రోడ్డు. ఫ్లాట్ నెం. 401 కొరకు సరిహద్దులు : ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: మెట్లు, లిఫ్ట్ & కారిడార్, పడమర : ఖాళీ ప్రదేశం.

Google Coordinates :17°22'31.9" N 78°31'23.2" E, 17.375540, 78.523120.

రిజర్వ్ ధర : రూ. 40,00,000/- ; బయానా : రూ. 4,00,000/- ; బిడ్డు పెంపుదల : రూ. 50,000/-

వేలం తేదీ : 11.12.2026 ; వేలం సమయం : మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు
(10 నిమిషాల ఆపరిమిత ఆటో పొడిగింపుతో)

బయానా మరియు బిడ్ ధారులు ఆఖరు తేదీ : 11.12.2026 న మ॥ 01.00 గం.ల వరకు

స్థిరాస్తి స్థితి : ఆంధ్రప్రదాయము | ఆస్తి తనిఖీ తేదీ : 30.11.2026 న మ॥ 02.00 గం.ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు

(3) రుణగ్రహీత(లు) / హామీదారు(లు) / తనఖాదారులు(లు) పేరు మరియు చిరునామా : శ్రీ పి. సత్యనారాయణ తండ్రి మునిస్వామి & శ్రీమతి పి. విజయలక్ష్మి, భర్త పి. సత్యనారాయణ, ఇరువురి నివాసం : ఫ్లాట్ నెం. జి1, వెంకటేశ్వర అపార్ట్‌మెంట్స్, వెంకటేశ్వర నగర్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్. శ్రీ వి. ఇలంగోవన్, ఫ్లాట్ నెం. 303, శ్రీ సాయి అర్కేడ్, గీతానగర్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్.

బ్యాంకుకు బకాయిలు : తేదీ 20.11.2026 నాటికి రూ. 2,35,41,594.13 (రూపాయలు రెండు కోట్ల ముప్పై ఐదు లక్షల నలభై ఒక్క వేల ఐదు వందల తొంభై నాలుగు మరియు పైసలు పదమూడు మాత్రమే) మరియు తేదీ: 21-11-2026 నుండి వాటిపై తదుపరి వడ్డీ ప్లస్ వ్యయాలు, ఛార్జీలు & చట్టబద్ధ ఖర్చులు.

స్థిరాస్తి వివరణ : రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం మరియు మున్సిపాలిటీ, గుట్టల బేగంపేట గ్రామం యొక్క గ్రామకంఠం, "సృష్టి రెసిడెన్సీ" వద్ద మున్సిపల్ నెం. 1-34 (పాత), కొత్త నెం. 1-36 గల ఇంటి పై 30 చ.గ.ల లేదా 25.08 చ.మీ.ల విస్తీర్ణానికి సమానమైన (431 చ.గ.ల మొత్తం విస్తీర్ణంలో) భూమి అవిభాజ్యవాటాతో కలిసి 950 చ.అ.ల సూపర్ బిల్ట్-అప్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్‌లో సగం పూర్తయిన ఫ్లాట్ నెం. జి1 యావత్తు. సరిహద్దులు : ఉత్తరం: ఫ్లాట్ నెం. జి-2, దక్షిణం : ఖాళీ ప్రదేశం, తూర్పు : 7' కారిడార్, పడమర : ఖాళీ ప్రదేశం.

Google Coordinates: Latitude 17.441041 & Longitude 78.396033.

రిజర్వ్ ధర : రూ. 23,13,000/- ; బయానా : రూ. 2,31,300/- ; బిడ్డు పెంపుదల : రూ. 25,000/-

వేలం తేదీ : 11.12.2026 ; వేలం సమయం : మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు
(10 నిమిషాల ఆపరిమిత ఆటో పొడిగింపుతో)

బయానా మరియు బిడ్ ధారులు ఆఖరు తేదీ : 11.12.2026 న మ॥ 01.00 గం.ల వరకు

స్థిరాస్తి స్థితి : భౌతికము | ఆస్తి తనిఖీ తేదీ : 30.11.2026 న మ॥ 02.00 గం.ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు

(4) రుణగ్రహీత(లు) / హామీదారు(లు) / తనఖాదారులు(లు) పేరు మరియు చిరునామా : శ్రీ వి. శివ శంకర్ తండ్రి వి. సాయ